క్లుప్తంగా

మర్యాదపూర్వక కలయిక



సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో గిరిధర్‌రెడ్డి

నాయుడుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ సీనియర్ నేత గిరిధర్‌రెడ్డి తండ్రి ఓడూరు సుందరరామిరెడ్డి ఇటీవల మృతిచెందారు. ఈవిషయం తెలిసి ముఖ్యమంత్రి ఫోన్ ద్వారా గిరిధర్‌రెడ్డిని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈక్రమంలో నేరుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఓడూరు గిరిధర్‌రెడ్డి కలిశారు.

ఏకాదశి రుద్రాభిషేకం నేడు

వెంకటగిరి: భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కాశీవిశ్వనాథస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు పాల్గొని దేవుని అనుగ్రహం పొందాలని కోరారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

రాపూరు: రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం మస్తాన్ యాదవ్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో కీళ్ల నొప్పులు, నడుము, కండరాలు, తలనొప్పి, కిడ్నీలో రాళ్లు వంటి వ్యాధులకు వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తారని తెలిపారు. మండలంలోని ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా కుంభాభిషేక వేడుకలు




యాగశాలలో ప్రత్యేక పూజలు

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలంలోని నిడిగల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, వాస్తుపూజ, వాస్తుపర్యగ్నికరణంతోపాటు ధ్వజప్రతిష్ట, యాగశాల ప్రవేశం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం కలశ మహాకుంభాభిషేకం, ప్రథమ అర్చన, హారతి,అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మహాశివరాత్రి ఆహ్వానపత్రిక ఆవిష్కరణ

సూళ్లూరుపేట: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గంగా పార్వతి త్రినేత్ర సంభూతుడైన నాగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 15 నుంచి 21 దాకా నిర్వహించనున్న బ్రహ్మోత్సవ ఆహ్వానపత్రికను శనివారం ఆలయం ఆవరణలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్ స్వామిరెడ్డి, పాలకమండలి సభ్యులు కె.వెంకటేశ్వర్లు, జి.భువనేశ్వరి, వి.చంద్రశేఖర్, బి. తిరుపాలమ్మ, ఓ. చెంగమ్మ, ఆర్.సూర్యనారాయణ, ఎక్స్ అఫిషియో సభ్యులు పి.సునీల్‌కు మార్‌శాస్త్రి పాల్గొన్నారు.

ఆశల మామిడి పూత



విరగపూసిన మామిడి పూత

సైదాపురం: మామిడి పంట ఈఏడాది కలిసి వస్తోందని రైతులు ఆశిస్తున్నారు. చెట్టుకు బాగా పూత రావడమే కారణం. వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం మండలంలో 500 ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. ఈసారి విస్తారంగా పూత వచ్చింది. పూతను కాపాడుకోవడానికి సస్యరక్షణ చర్యల్లో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం పొగ మంచు రైతులను కలవరానికి గురిచేస్తోంది. మంచుతో పూత రాలిపోతుందని ఆందోళన చెందుతున్నారు. ఉద్యానశాఖాధికారులు రైతులకు తగిన సూచనలు ఇస్తున్నారు. ఇవి సత్ఫలితాలను ఇస్తే రైతులకు అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది.

సజావుగా ఎన్నికల నిర్వహణకు చర్యలు

పెళ్లకూరు: మార్చ్13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు తగిన చర్యలు చేపడుతున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పెళ్లకూరులో 96వ నంబర్ పోలింగ్‌స్టేషన్ (ఎంఈఓ కార్యాలయం)లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, 196వ నంబర్ పోలింగ్‌స్టేషన్ (ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల)లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల పరిషత్ ఏఓ అన్నపూర్ణరావు, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, ఏఎంసీ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, టీడీపీ, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, మురళి, కరణం రఘునాయుడు, రమణారెడ్డి పాల్గొన్నారు.



వెంకటగిరి: పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్



బాలాయపల్లి: మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

డక్కిలి: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ పరిశీలించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ ఏడాది జెడ్పీ హైస్కూల్‌లో మూడు పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. వాటిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని పక్కాగా అమలుచేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడారు. వారి సామర్థ్యాలను ఆర్డీఓ కిరణ్‌కుమార్ పరీక్షించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. తహసీల్దార్ రమేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ, వీఆర్వో నాగేంద్ర, సర్వేయర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి..

కోట: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి, నిబంధనలు పాటించాలని తహసీల్దార్ పద్మావతి సూచించారు. శనివారం తన కార్యాలయంలో పలు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ఎలక్షన్ కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ప్రజాజీవితానికి ఇబ్బందులు లేకుండా నడుచుకోవాలని సూచించారు. డీటీ మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌కు సహకరించండి..

డక్కిలి: ఎమ్మెల్సీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో కేంద్రం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతిఒక్కరూ ఎన్నికల కోడ్‌కు సహకరించాలని తహసీల్దార్ రమేష్‌బాబు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రాజకీయపార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి మార్చి వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఈనెల 16న నోటిఫికేషన్, 23న నామినేషన్, 27న విత్‌డ్రాలు ఉంటాయన్నారు. మార్చి 13న పోలింగ్, 16న ఫలితాలు వెల్లడిస్తారని తెలిపారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జేసీఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించండి..

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్నీ పార్టీల రాజకీయనాయకులు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. బాలాయపల్లిలో తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిధిలోని పలు రాజకీయపార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి మార్చి16వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఈ సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, డీడీ అజ్మతుల్లాఖాన్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎనికల దృష్ట్యా గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ బాలాయపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలను శనివారం పరిశీలించారు. తహసీల్దార్ సుబ్రమణ్యం, డీటీ అజ్మతుల్లాఖాన్ పాల్గొన్నారు.

నిబంధనలు తప్పక పాటించాలి..

చిల్లకూరు: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలు చేస్తున్నందున ప్రతి రాజకీయ పార్టీ నాయకులు నిబంధనలు తప్పక పాటించాలని తహసీల్దార్ స్వర్ణ ఆదేశించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున సభలు, సమావేశాలు, విగ్రహాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపట్టకూడదని తెలిపారు. వైఎస్సార్‌సీపీ, టీడీపీ, కాంగ్రెస్‌కు చెందిన ప్రతినిధులు, అన్నంరెడ్డి పరంధామరెడ్డి, జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, ఒబ్బాయి శివకుమార్, ఉచ్చూరు వెంకటేశ్వర్లరెడ్డి, వెంకటేశ్వర్లనాయుడు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై సమీక్ష..

వాకాడు: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళిపై శనివారం పలు రాజకీయ పార్టీ నేతలతో అధికారులు సమీక్ష నిర్వహించారు. వాకాడు మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ సారంగపాణి పాల్గొని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల నియమావళిపై వివరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్క రాజకీయ పార్టీ నేతలు సహకరించాలని సారంగపాణి కోరారు. నేతలు కోటిరెడ్డి, వల్లీ ప్రసాద్, రమణయ్య పాల్గొన్నారు.

ఎన్నికలపై సమీక్ష..

తడ: త్వరలో జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ బూత్‌ల మార్పులు, చేర్పుల గురించి తహసీల్దార్ రామయ్య శనివారం మండలంలోని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కె.రఘురెడ్డి, టీడీపీ నేత నీలకంఠం, బీజేపీ నేత కృష్ణమూర్తి, సీపీఐ సుధాకర్‌రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

వెంకటగిరి: చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల మేరకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాట చేసిన పోలింగ్ కేంద్రాలను గూడూరు ఆర్డీఓ కిరణ్ శనివారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో డీటీ అర్చన పాల్గొన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలపండి..

గూడూరు: మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలు, ఇతర విషయాలపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ లీలారాణి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె శనివారం అన్ని పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు పోలింగ్ కేంద్రాల మార్పుపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ అభ్యంతరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.



పెళ్లకూరులో మాట్లాడుతున్న తహసీల్దార్



డక్కిలిలో..



చిల్లకూరులో..



వాకాడులో..



తడలో..



గూడూరులో..

లోక్‌అదాలత్‌తోనే సత్వర పరిష్కారం



గూడూరు: కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు,



వెంకటగిరిలో కేసులు పరిష్కరిస్తున్న జడ్జి అనూష



నాయుడుపేటలో లోక్‌అదాలత్

గూడూరు: లోక్‌అదాలత్‌తోనే కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని 7వ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానాబేగం పేర్కొన్నారు. స్థానిక రెండవ పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు వర్గాలవారిని పిలిపించి, వారి అంగీకారంతో కేసులను కొట్టేశారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ చిన్నచిన్న కారణాలతోనే ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటూ, సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి, అటు సమయంతోపాటు, డబ్బును కూడా వృథా చేసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి కేసుల సత్వర పరిష్కారం లోక్‌అదాలత్‌తోనే సాధ్యమన్నారు. లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకున్న కేసులను అప్పీల్‌పై ఉన్నతస్థాయి కోర్టులకు వెళ్లే అవకాశం లేదన్నారు.

1501 కేసుల పరిష్కారం..

కోర్టులో జరిగిన లోక్ అదాలత్ ద్వారా సివిల్, బ్యాంకు, బీఎస్ఎన్ఎల్, విద్యుత్ పలు రకాలైన 1,501 కేసులు పరిష్కారానికి నోచుకోగా రూ.కోటి 49 లక్షల 15 వేలా 755 మొత్తం సెటిల్‌మెంట్ అయినట్లు జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానాబేగం తెలిపారు.

దీవీ సత్రంలో 11కేసులు..

దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం పరిధిలోని 11 కేసులు మెగా లోక్ అదాలత్‌లో రాజీ అయినట్లు ఎస్ఐ తిరుమలరావు శనివారం తెలిపారు. పలు కేసుల్లోని ఇరువర్గాల వారు వచ్చి సూళ్లూరుపేట కోర్టులో నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో రాజీపడ్డారని ఈసందర్భంగా ఎస్ఐ తెలిపారు.

లోక్‌అదాలత్‌లో 1,159 కేసులు రాజీ

వెంకటగిరి: పట్టణంలోని జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన నేషనల్ లోక్‌అదాలత్‌లో 1,159 కేసులను న్యాయమూర్తి అనూష పరిష్కరించారు. న్యాయమూర్తి అనూష మాట్లాడుతూ వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో ఎస్‌టీసీలు 1,080, ఐపీసీ 70, సివిల్ 03, బ్యాంకు 06 కేసులను రాజీ చేసినట్లు న్యాయమూర్తి తెలిపారు. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి స్నేహపూర్వకంగా మెలగాలని ఆయన సూచించారు. న్యాయవాదులు బాజ్జీ, రాజేష్, గాంధీ, రాంప్రసాద్ పాల్గొన్నారు.

20 కేసుల పరిష్కారం ..

తడ: సూళ్లూరుపేట కోర్టులో శనివారం నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌లో మండలంలో పెండింగ్‌లో ఉన్న 20 కేసులు పరిష్కారం అయ్యాయని ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వల్ప వివాదాలు, మనస్పర్థలతో పెట్టుకున్న పలు కేసులకు సంబంధించి ఇరు వర్గాల అంగీకారంతో కేసుల నుంచి రాజీ మార్గంలో వెళ్లడంతో కేసులు పరిష్కారం అయ్యాయని ఆయన తెలిపారు. కేసుల పరిష్కారం కోసం ఇరువర్గాలను రాజీ చేసేందుకు పోలీస్ సిబ్బంది కృషిచేశారని ఎస్ఐ తెలిపారు.

నాయుడుపేటలో 1,250 కేసులు..

నాయుడుపేట: నాయుడుపేట జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జరిగిన మెగా లోక్‌అదాలత్‌లో న్యాయమూర్తి పి. సంయుక్త ఆధ్వర్యంలో 1,250 కేసులు పరిష్కారమయ్యాయి. ఆమె మాట్లాడుతూ క్షణికావేశంలో జరుగుతున్న నేరాలను సామరస్యంగా ఇరువర్గాల ఆమోదంతో రాజీ చేసుకొనే అవకాశం ఉందన్నారు. లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకున్న కేసులకు అప్పీలు కూడా ఉండదని సూచించారు. ఈక్రమంలోనే సివిల్ కేసులు 5, క్రిమినల్ కేసులు 16, మనోవర్తి 2, ఎస్‌టీసీ కేసులు 1,227 కలిపి 1,250కేసులను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా సివిల్ కేసుల్లో రూ.12,11,605, క్రిమినల్ కేసుల్లో రూ.32,400కక్షిదారులకు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీపీ స్వాతిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారథిరెడ్డి, న్యాయవాదులు హరనాథ్‌రెడ్డి, దశయ్య, చెంగయ్య, గంగాప్రసాద్, సురేష్, శ్రీనివాసులు, వెంకటరమణయ్య, సీఐలు సోమయ్య, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో కేసులు రాజీ

కోట: స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో శనివారం మెగా లోక్‌అదాలత్ జరిగింది. కార్యక్రమాన్ని జడ్జి భరత్‌కమల్ ప్రారంభించారు. 55 కేసులు రాజీ కాగా పిటీ కేసులు మరో వెయ్యి వరకు రాజీ అయ్యాయి.

శతాబ్ది వేడుకలకు సర్వం సిద్ధం



ఆహ్వానం పలుకుతున్న పూర్వవిద్యార్థులు

గూడూరు: స్థానిక పెళ్లకూరు దశరథరామిరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది వేడుకలకు సర్వ సిద్ధం చేసినట్లు పూర్వవిద్యార్థుల కమిటీ పేర్కొన్నారు. పట్టణంలోని జెడ్పీ హైస్కూల్ రోడ్డులోని పెళ్లకూరు దశరథరామిరెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1922లో ప్రారంభమైంది. ఈ మేరకు 2022కు వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం పాఠశాలలో పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం కన్నులపండువగా జరగనుంది. ఈ మేరకు ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ స్కూల్‌లో విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులంతా ఆదివారం జరగనున్న శతాబ్ది ఉత్సవాలకు పెద్దసంఖ్యలో హాజరుకానున్నారు. ఈ మేరకు వారంతా తమకు కేటాయించిన పనులను ఇప్పటికే పూర్తి చేశారు. అందరూ ఈ కార్యక్రమానికి ఆహ్వానితులే అని వారు ఈ సందర్భంగా తెలిపారు.

ఆ అనుభూతులు మరిచిపోలేనివి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న పీఆర్ఓ వేణుగోపాల్

చిల్లకూరు: స్నేహితులు ఏడాదికి ఒకసారి కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటే ఆ అనుభూతులు మధురంగా ఉంటాయని క్రిష్ణపట్నం ఓడరేవు పీఆర్ఓ వేణుగోపాల్ అన్నారు. కలవకొండ గ్రామసమీపంలోని క్రీడామైదానంలో శనివారం మండలంలోని సీనియర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదు జట్లకు క్రికెట్ పోటీలను ఆరంభించారు. అనంతరం అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 55 మంది క్రీడాకారులకు దుస్తులు, క్రికెట్ కిట్లను అందజేశారు. కోట గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న తమ్మినపట్నంకు చెందిన వినయ్ హ్యాండ్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అతనికి అవసరమైన హ్యాండ్ బాల్ లేకపోవడంతో సీనియర్ క్రికెటర్లు హ్యాండ్‌బాల్‌ను శనివారం పోర్టు పీఆర్ఓ వేణుగోపాల్ చేతులమీదుగా కలవకొండ గ్రామ సమీపంలోని క్రీడా మైదానంలో అందజేశారు. కార్యక్రమంలో అదానీ ఫౌండేషన్ ప్రతినిధులు కె. రమేష్, మురళి, సీహెచ్ రమేష్, మాతమ్మ, వేణు, వరగలి హెచ్ఎం శివసుబ్రహ్మణ్యం, పోటీల నిర్వాహకులు రఘుబాబు, మధు, మోహన్ పాల్గొన్నారు.

మహాకుంభాభిషేకం ఆహ్వానపత్రిక ఆవిష్కరణ



ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- ఆవిష్కరించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో నూతన సువర్ణ విమాన శిఖర ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవ ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆలయ ఆవరణలో శనివారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈనెల 22, 23, 24 తేదీల్లో మహాకుంభాషేకం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతుల ఆశీస్సులతో అమ్మవారి విమానగోపురానికి బంగారు తాపడం చేయిస్తున్నారని అన్నారు. వారి ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు కుంభాభిషేకం కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. వల్లటూరు సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు వల్లటూరు మధుసూదన్‌నాయుడు-శాంతి దంపతులు ఆలయం ఆవరణలో ఆస్థాన మండపాన్ని కూడా నిర్మించారు. 24న ఆ మండపాన్ని కూడా ప్రారంభించి అందులో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నామని తెలిపారు. ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈఓ శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఆలయ పాలకమండలి సభ్యులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయాల చైర్మన్లు స్వామిరెడ్డి, శ్రీధర్, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, డీవీ సత్రం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, నేతలు తుపాకుల ప్రసాద్ పాల్గొన్నారు.

డీఓఎస్ కాలనీలో స్వచ్ఛభారత్

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలో షార్ ఉద్యోగులు నివసించే డీఓఎస్ కాలనీలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమాన్ని షార్ డిప్యూటీ డైరెక్టర్ సెంథిల్‌కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. డీఓఎస్ కాలనీలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించి రోడ్డు పక్కనే ఉన్న చెత్తచెదారాలన్నింటిని తొలగించారు. దీంతో కాలనీ పరిశుభ్రంగా మారింది. ప్రతిఒక్కరూ బాధ్యతగా పరిశుభ్రత పాటించాలని సెంథిల్‌కుమార్ అన్నారు. వాల్ఫ్ జీఎం లవిశెట్టి శ్రీనివాసులు చేతులమీదుగా పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. అలాగే చిన్నారులకు స్వచ్ఛభారత్ డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ లీలేష్‌కుమార్ గౌర్, డీఓఎస్ కాలనీ అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి వేణుగోపాల్, క్రీడాకార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం కార్యదర్శి చిట్టిబాబు, లైబ్రరీ కార్యదర్శి హరి పాల్గొన్నారు.

సోషల్ మీడియా మండల కన్వీనర్లు, కో కన్వీనర్ల ఎంపిక

గూడూరు: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లతోపాటు, కో కన్వీనర్‌లను ఎంపిక చేశారు. ఈ మేరకు నియోజకవర్గంలోని పట్టణం, అన్ని మండలాలకు పేర్లను ఖరారు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. గూడూరు పట్టణ కన్వీనర్‌గా కావేరి ప్రతాప్‌రెడ్డి, కో కన్వీనర్లుగా కొండూరు లోకేష్, ఎస్‌కే ముజహిద్, అలుపూరు రాజశేఖర్, పల్లిపాటి ఈశ్వర్‌లను ఎంపిక చేశారు. రూరల్ మండల కన్వీనర్లుగా చల్లా శ్రీవర్ధన్‌రెడ్డి, కరిపం ప్రసాద్, వేగూరు సతీష్, సంకరపు పెంచలయ్య, నన్నూరు వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. చిల్లకూరు మండల కన్వీనర్‌గా శనగపల్లి మణికంఠ శెట్టి, కో కన్వీనర్లుగా బెల్లంకొండ లక్ష్మణ్, ఇసనాక హరీష్‌రెడ్డి, మారాసి ప్రభాకర్, బైనాపాటి వంశీకృష్ణయాదవ్‌లను ఎంపిక చేశారు. కోట మండల కన్వీనర్‌గా వేనాటి సాయికిషోర్‌రెడ్డి, కో కన్వీనర్లుగా నీలి గోపి, పలగాటి సాయి కృష్ణారెడ్డి, అములూరు నాగార్జున, పేర్నాటి కిరణ్‌కుమార్ ఎంపికయ్యారు. వాకాడు మండల కన్వీనర్‌గా పల్లంపర్తి లోకకల్యాణ్‌రెడ్డి, కో కన్వీనర్లుగా ఈదిరెడ్డి వెంకటేష్, షేక్ ఖాజా, క్రాంతి, చల్లా జనార్దన్ ఎంపికయ్యారు. చిట్టమూరు మండల కన్వీనర్‌గా దువ్వూరు లోక్‌నాథ్‌రెడ్డి, కో కన్వీనర్లుగా చిట్టేటి నరేష్, బాతల అశోక్, వై.సందీప్‌రెడ్డిలను ఎంపిక చేశారు.

నిత్యాన్నదానానికి రూ.3లక్షల విరాళం

రాపూరు: పెంచలకోన నిత్యాన్నదాన పథకానికి ముగ్గురు దాతలు రూ 3లక్షలు విరాళంగా అందించినట్లు ఆలయ ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన పసుపులేటి సూర్యనారాయణ, భార్య విజయలక్ష్మి, కుమార్తె శివసాయి రూ.లక్షా 50వేలు, అలాగే బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన పపపలేటి తనూజ, దొరబాబు రూ.50వేలు, కలువాయి మండలం దాచూరు గ్రామా నికి చెందిన దుంపా ఎరుకులమ్మ జ్ఞాపకార్థం దుంప మారుతి రామిరెడ్డి, రూ.లక్ష విరాళం అందించినట్లు ఆయన వివరించారు.



ఈఓకు విరాళం అందిస్తున్న దాతలు



ఈఓకు విరాళం ఇస్తున్న దాత